మొదట్లో కొంత పేచీ పెట్టినా చివరకు మార్క్సిస్టుపార్టీ కూడా అఖిలపక్ష సమావేశంలో పాల్గొనటం గమనార్హం. రాజకీయ హత్యలతో కలుషితమైన ప్రస్తుత బెంగాల్ వాతావరణానికి ప్రధాన బాధ్యత మార్క్సిస్టుపార్టీ వహించవలసి ఉంటుంది. అట్టి పార్టీ తన వైఖరిని మార్చుకుని, అఖిలపక్ష కమిటీ నిర్ణయాలను చిత్తశుద్ధితో అమలుజరుపవలసివుంది.

హింసాపూరిత రాజకీయ వాతావరణాన్ని రూపుమాపడానికి ప్రభుత్వ యంత్రాంగం, రాజకీయ పార్టీలు తీవ్రమైన కృషి చేయకపోతే బెంగాల్ పరిస్థితి మెరుగుపడదు.

ధరల కనుగుణంగా మజూరీలు పెంచాలి

రాజమండ్రి అల్యూమినియం వర్కర్సు యూనియన్ మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, ఆగస్టు 2

పెరుగుతున్న ధరల కనుగుణంగా మజూరీలను పెంచాలని అల్యూమినియం వర్కర్ సంఘం వారిని కోరుతూ అల్యూమినియం వర్కర్సు యూనియన్ వార్షిక మహాసభ కోరింది.

అల్యూమినియం వర్కర్సు యూనియన్ వార్షిక మహాసభ జులై 28 వ తేదీన ఇక్కడ జరిగింది. శ్రీ వప్పా రామారావు అధ్యక్షతవహించారు.

కోయిల్ వీరయ్య, పరిమళ అమరవీరుల స్మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు. కార్యదర్శి శ్రీ వలిదం సత్యనారాయణ రిపోర్టు, జమాఖర్చులు ప్రవేశపెట్టారు.

జిల్లా సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి మూర్తినారాయణ సభను ప్రారంభిస్తూ కార్మికుల హక్కులను హరించే బిల్లు నిర్లక్ష్యంగా కార్మికులను పోరాడాలనిఅన్నారు. దర్శిగా. శ్రీ నేమాల వీరాస్వామి కోశాధికారిగా ఎన్నికైనారు.

అల్యూమినియం పరిశ్రమలో కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై శ్రీయుతులు వప్ప రామారావు, గెద్దాడి అప్పారావు వరుసగా అప్పారావు, యిసుంది అప్పారావు ప్రసంగించారు.

కార్యవర్గం

శ్రీ వప్ప రామారావు అధ్యక్షులుగా శ్రీమడిశెట్టి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా, శ్రీ పెదిరెడ్డి ముత్యాలు కార్యదర్శిగా, శ్రీ నందం సత్యనారాయణ సహాయ కార్యదర్శిగా, శ్రీ వలిదం సత్యనారాయణ కోశాధికారిగా ఎన్నికైనారు.

కుటుంబ పింఛను పథకంలో మార్పులకై పోరాటం

ప్రస్తుత రూపంలో దాన్ని తిరస్కరించాల్సిన ఆవశ్యకత

ఉద్యోగాలు చేస్తూ వృద్ధాప్యం రాకముందే మరణించే కార్మికుల కుటుంబాల దీర్ఘకాల రక్షణకొరకు తరం 1971 ఉద్యోగుల పింఛను పథకాన్ని భారత ప్రభుత్వం ఆమోదించ ప్రవేశపెట్టింది.

1952 ఉద్యోగుల ప్రావిడెంటుఫండు, కుటుంబ పింఛను పథకాలలోని కేంద్ర విలీనతనమేరకు కేంద్రప్రభుత్వానికి సంక్రమించిన ఆదికారాన్ని తిరస్కరించుకుని ప్రస్తుతం కార్మికులకు ప్రాప్తించే లాభాలు తగినంతగా లేనందున. యీ పథకాన్ని ప్రవేశపెట్టింది.

కుటుంబ పింఛను పథకం, జీవిత బీమా పథకం అని దీనికి పేరుపెట్టారు. వాస్తవానికి ఉత్తరువు ద్వారా (తర్వాత యీ పథకాన్ని పార్లమెంటు ఆమోదించింది) 1971 మార్చి 1 వ తేదీనుండి యీ పథకాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఇప్పటికే ప్రావిడెంటు పండు సభ్యులైన కార్మికులు, కార్మికుల్ని యీ పథకం ఎంతగానో ఆకర్షించింది. ప్రావిడెంటు పండు సభ్యులైన వారికి కాల్పిస్కు ప్రావిడెంటు పండు సభ్యులకు యీ పథకం విస్తరించడం కాదు 1971 మార్చి 1 వ తేదీనుండి కొత్తగా ప్రవేశించినవారికి యీ పథకం విస్తరించగా వర్తించేయుకునుంటుంది. 1971 మే 31 వ తేదీ నాటికే యీ పథకంలో చేరితే, లేదనే తప్పనిసరిగా నిర్ణయించుకోవలసివుంది. కాబట్టి, ప్రేక్షకుడు యూనియన్లు సాధ్యమైనంతగా వెళ్ళినందున, 1971 ఆగస్టు 31 వ తేదీకి గడువు పొడిగించారు.

వాస్తవానికి ప్రభుత్వమే దయచెల్లించే సివిలి సర్వీసు పింఛను పథకంలా కాకుండా, యీ పథకానికి కార్మికులు డబ్బు చెల్లించవలసివున్న దృష్ట్యా, యీ పథకంలో చేరేది, లేదనే నిర్ణయించుకునే హక్కు కార్మికులకే విడిచిపెట్టబడింది. ప్రావిడెంటుపండు పథకంలో ప్రస్తుతం సభ్యులుగా వున్నవారు, కాబట్టి ఎంత చెల్లించాలి. ఎంత అర్హులుగా ఉండే అనే అంశాన్ని పరిశీలించుకోవాలి పరిశ్రమలలో పనిచేస్తూ, తమ పోయిన కార్మికుల భార్యలకు వారి సంతానానికి యీ పథకం ప్రాముఖ్యంగా ఎంతవరకు ప్రయోజనకరం అనే అంశాన్ని పరిశీలించినప్పుడు. యీ పథకంవల్లా వారి గ్రామిక పంక్షేమం తప్పనిసరిగా విస్తృతమైందనేచెప్పవచ్చు.

అయితే యీ పథకంలో లోపాలు లేకపోలేదు

ఈ పథకంవల్ల కొద్దిపాటి లాభాలు సూత్రమే కలగనున్నవి దృష్ట్యా, యీ పథకంలో చేరాలా, వద్దా అని ప్రస్తుతం ప్రావిడెంటు పండు పథకంలో సభ్యులుగా వున్నవారు ఇం ప్రశ్నలోకంలో వున్నారు. నాకు మాత్రమైన లాభాలను కలిసి. యీ పథకాన్ని రూపొందించారు

కుటుంబ పింఛను పథకం క్రింద నాయిగు విధాలాభాలున్నాయి కుటుంబపింఛను, జీవిత బీమా రెవిపిట్ పదవీ విరమణ రెవిపిట్ విత్‌డ్రాయల్ రెవిపిట్ లభిస్తాయి.

పాంతికంగా యీ పథకం. ప్రవేశ పథకం (25 సంవత్సరాలు ప్రాతిపదికన) ఇట్టి అవసరాలను బట్టుతుంది. రెండు సంవత్సరాలు మెయింటెంగ్ సమయం. మూడు వేతన ప్రాతిపదికపరకు పింఛను పథకంగాయిదా చేయబడుతుంది. ఏడు సంవత్సరాల అనంతరం బాకీ పడితే, పింఛను పథం చెయ్యబడుతుంది, అదే విధంగా జీవిత బీమా (సంవత్సరాయక బీమా కాదు) పత్రాదాయక రెవిపిట్ (విశిష్ట అంశాలలో చాలా తేడాలతో మారుతున్నట్టివి.) పైన వివరించబడిన అర్హతలు. కేవలం కుటుంబపథకానికి కార్మికుడు యజమాని (యజమాన్యం) చేసిన మొత్తాలు కార్మికునికివిలువించే మొత్తాలను సరిపోచుకుంటే, ఎన్నో వ్యత్యాసాలు కనుగొనవలసివస్తున్నాయి.

కొన్ని ప్రధాన అంశాల దృష్ట్యా. యీ పథకంలో పనిచేయటమైనదని.

లోపాలు

ఈ పథకంలో చేరిన తేదీనుండి రెండు సంవత్సరాలలోగా ఒక సభ్యుడు మరణిస్తే, పింఛను చెల్లించబడదు. అందువేతనే పింఛను అర్హత సంపాదించేందుకు రెండుసంవత్సరాలు మెయింటెంగ్ పీరియడ్‌గా నిర్ణయించబడింది సభ్యుడు చెల్లించిన డబ్బుకూడా తిరిగి యివ్వబడదు. ప్రభుత్వ జమాలాభ అనుకోబడుతుంది. రెండు సంవత్సరాలు పూర్తికాకుండా సభ్యత్వాన్ని వదులుకుంటే, ఎడ్డీలో కూడా సభ్యుడు చెల్లించిన మొత్తాలు తిరిగి యివ్వబడవు. అనేక సందర్భాలలో

శ్రీ

ఆర్. పి. రంగారావు

ప్రధాన కార్యదర్శి,

ఎ.పి ఎస్.ఆర్.టి.సి. ఎంప్లాయీస్ యూనియన్

ఉద్యోగులు ప్రావిడెంటుపండు పథకంలో సభ్యులుగా ఉన్నా ఉద్యోగులైనంతవరకు యీ పథకంలో కొనసంవత్సరాల సభ్యత్వం కలిగివుండాలని నిర్బంధిస్తూ షరతు ఎందుకు విధిస్తున్నారో అర్థంకావటంలేదు.

(2) పింఛను పథకంవల్లా, వారిగ్రామిక కార్మికుని కుటుంబానికి లభించే మొత్తం నిర్వహణకోసమేనా కూడా చాలనంత తక్కువగా మొత్తం సామాన్య జీవితం గడిపేందుకు కనీసపు అవసరాల నిమిత్తం దేన్నైనే అశ్చర్యపరిచే జీవితమూ వ్యాపారమూనే లాభం పింఛను ఉద్యోగంలో ప్రవేశించే సమయంలో వయస్సు, సర్వీసుకాలం. ఆధారంగా పై ఆధారపడి మారుతూవుంటుంది,

3 కుటుంబపింఛను పథకంలో సభ్యుడైనవ్యక్తి మరణించిన సందర్భంలో అవివాహితుడా, పిల్లవాడేనా, లేక వితంతువా. లేదా భార్యను కోల్పోయినవాడా ఎవరు "కుటుంబ పింఛను" పొందుతారు అనే అంశం స్పష్టంగా లేదు అటువంటి వ్యక్తి చిన్నతనంలోనే పోతే తల్లి మరణించి తల్లి దండ్రులుకాని, ఆడపిల్లైతే వితంతువుకాని పింఛను కోరేందుకు అవకాశంలేదు

కుటుంబ నిర్వచనం

29 వ తేదీలో పింఛను చెల్లించవలసిన కుటుంబాన్ని గురించి యీ క్రింది విధంగా నిర్వచించబడింది. ఉద్యోగి లేకపోవడం వున్న విధానంగాని. భార్యను కోల్పోయిన వారికిగాని. వారు లేకపోతే, మైనర్లైన పిల్లలకుగాని 18 సంవత్సరాల వయస్సు వచ్చేవరకు లేదంటే. అవివాహిత అయిన పెద్దకూతురుకు 21 సంవత్సరాల వయస్సువరకూ, లేదా వివాహం అయేవరకు కుటుంబ పింఛను చెల్లించబడుతుంది.

ప్రావిడెంటుఫండు పథకం సెక్షన్ 2 (జి) లో కుటుంబం అంటే అతని భార్య. అతని పిల్లలు (పెళ్ళి అయినా కాకపోయినా). అతనిపై ఆధారపడివున్న తల్లిదండ్రులు. అతని మరణించిన కుమారుని భార్య. పిల్లలు అని నిర్వచించబడింది. శ్రీ సత్యనారాయణ విషయంలో పెళ్ళి అయినా, కాకపోయినా కుటుంబం అంటే ఆమె భర్త ఆమె పిల్లలు. ఆమెపై ఆధారపడిన తలితండ్రులు. ఆమె భర్త తాలూకు ఆధారపడిన తలితండ్రులు. మరణించిన ఆమె కుమారుని వితంతువు. పిల్లలు అని నిర్వచించింది.

పై రెండు నిర్వచనాలనీ పరిశీలిస్తే. యీ తేడాలు స్పష్టమౌతాయి

కుటుంబ పింఛను పథకంలో ఆధారపడిన తల్లిదండ్రులు. సభ్యుని మరణించిన కుమారుని వితంతువు. పిల్లలు కూడా చూపబడ్డారు. వారికి యీ పథకం క్రింద లాభమేమీ వుండదు అంటేకాదు, మరణించిన సభ్యునికి కొడుకులుకాని, యీ పథకంలో 25 వ వేతనాన్ని ఎంపికచేసినేమేరకు వయస్సు మించివుంటే ఆ సభ్యుడు తన్నిండి కూడా పెట్టుకున్న డబ్బువారసులకు చెల్లించబడుతుందా ప్రభుత్వ దృష్టికి తమ కథనాలు.

రు. 400/- లు అంతకంటే ఎక్కువ నెలవారీ వేతనం సంపాదించే సభ్యులకు, ఎక్కడికి కూడా చెల్లించిన మొత్తం కంటె తక్కువ మొత్తం మాత్రమే రిటైర్మెంట్ బెనిఫిట్‌గా లభిస్తుంది.

తక్కువ జీతాలు గల 18 20 సంవత్సరాలవయస్సు గల సభ్యులు చెల్లించే సభ్యులకు పథకానికి వారు చెల్లించిన మొత్తంకంటె తక్కువగా భారం మరుతుంది భీమా చేయబడిన 60 సంవత్సరాల వారికి రు. 2,35 లు నెలవారీ జీతాలున్నవారికి సాధారణ కనీస వేతనం కాంపొనెంట్‌తో అయితే మొత్తం రు 40 00 /లకు పెరుగుతుంది. ఉద్యోగంలో ప్రవేశించే సమయంలో 20 సంవత్సరాల వయస్సుకల ఉద్యోగి నెలకు రు 100/ వేతనం సంపాదించే వ్యక్తి 40 సంవత్సరాలలో పదవీ విరమణ చేసేవరకు ప్రతిపథకే పై పేర్కొన్న మొత్తం చెల్లిస్తాడు.

ఈ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని, ఆర్థిక వేతనాలు సంపాదించే వ్యక్తులు యీ కొత్త పథకంలో చేరకుండా వుండిపోతారు వేతనాల హెచ్చింపు వలన తలితండ్రులకు నిధి చెల్లించేమొత్తాలు హెచ్చిన పింఛను పథకం మూతంలో వేతనాల హెచ్చింపును మరణంలోకి తీసుకోనందున చివరకు చెల్లించే మొత్తాలు మారకుండా నిలిచిపోతున్నాయి.

ఎక్కువ చెల్లింపు తక్కువ ప్రతిఫలం

సభ్యుడు ఎక్కువ మొత్తం చెల్లించినప్పటికీ, పదవీ విరమణ రెవిపిట్ చాలా తక్కువగా వుండిపోతే, ఏ విధంగాను అది న్యాయమైనదనని చెప్పలేం. కొత్తగా వచ్చే సభ్యులలో యీ విధానం అసంతృప్తిని కలిగిస్తుంది. పాత సభ్యులు యీ పథకంలో చేర

(మిగతా 3 వ పేజీలో)

బోధ సమితిలో

సాంఘిక సంక్షేమ నిధుల దుర్వినియోగం

విచారణ జరపాలని బోధ్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

బోధ్, ఆగస్టు 2

బోధ్ సమితిలో సాంఘిక సంక్షేమ నిధుల నుండి హరిజనులకు గిరిజనులకు వ్యవసాయ పరికరాలు తదితరాలు ఉచితంగా రు 30 వేలు విలువగల వస్తువులు అందజేశారు. ఈ పంపిణీలో డబ్బు గల్లంతు అయినట్లు వదంతు లున్నాయి. దీన్నిగురించి విచారించాలని బోధ్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ 8 వ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

ఆదిలాబాద్‌జిల్లా బోధ్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ 8 వ మహాసభ బోధ్ పట్టణంలో తీర్మానం చేసింది.

గత నెల 24, 25 తేదీలలో జరిగింది. ఈ మహాసభకు 20 గ్రామాలనుండి 110 మంది ప్రతినిధులు హాజరైనారు.

మహాసభ సందర్భాన్ని పురస్కరించుకొని ఎర్రజెండాలతో, తోరణాలతో అందంకరించబడింది

మహాసభకు అధ్యక్షవర్గంగా శ్రీయుతులు దామోదర్‌రెడ్డి, వి. ముత్తెం, టి బోజన్న వ్యవహరించారు.

శ్రీ ఏలేటి గంగారెడ్డి శ్రీ ఎ. గుండేరావు, శ్రీ ఎ. దామోదర్‌రెడ్డి శ్రీ యం. రాజారెడ్డి యస్. నర్సారెడ్డి సారధ్యంక్రింద పనిచేశారు

సోయిత్ వీరుల మృతికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానం చేశారు. తరువాత అమరుల సంస్మరణార్థం శ్రీ ఎస్. లింగన్న ప్రతినిధులకు స్వాగతం చెప్పారు

శ్రీ గుండేరావు జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులపై వివరణ యిచ్చారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. రాజిరెడ్డి జిల్లాలో పార్టీ నిర్మాణ పరిస్థితిపై ప్రసంగించారు. శ్రీ శంకరరావు రాష్ట్ర సమితి యీమధ్యచేసిన పార్టీ నిర్మాణ సర్వంపై వివరణ యిచ్చారు

కార్యదర్శి శ్రీ ఏలేటి గంగారెడ్డి నివేదిక ప్రవేశపెట్టారు. దీనిపై 20 మంది ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. చర్చల తర్వాత కొన్ని సవరణలతో నివేదికను మహాసభ ఆమోదించింది

తీర్మానాలు

వ్యవసాయానికి ఉపయోగించే విద్యుత్ యూనిట్ రేటు పెంచడాన్ని, కనీస వార్షిక సభ్యత్వ రుసుము పెంచడాన్ని, ఆదివాసీ రైతులకు పట్టాలు యివ్వడాన్ని, ఆదివాసీ రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయడాన్ని, ఆదివాసీ రైతులపై పోలీసుల దాడులు ఆపడాన్ని, ఆదివాసీ రైతులకు పోడుభూములు పంచడాన్ని, ఆదివాసీ రైతులపై పోలీసుల దాడులు ఆపడాన్ని, ఆదివాసీ రైతులకు పోడుభూములు పంచడాన్ని, ఆదివాసీ రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయ

నిజామాబాద్‌జిల్లాలో దుర్భిక్షం

మూఢనమ్మకాలతో అమాయకుల చిత్రహింసలు

ప్రభుత్వ నిర్లిప్తతపై ప్రదేశ్ యువజన సమాఖ్యప్రధానకార్యదర్శి ప్రతాపరెడ్డివిమర్శ

హైదరాబాద్, ఆగస్టు 2

కరువు పరిస్థితులతో నానాయాతనలు పడుతున్న నిజామాబాద్‌జిల్లా ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, మూఢనమ్మకాలతో కొందరు జరిపే అక్రమాలను అరికట్టాలని కోరుతూ ప్రదేశ్ యువజన సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఆయన తన ప్రకటనలో యింకా యిలా తెలిపారు:

నిజామాబాద్‌జిల్లాలో వర్షాలులేక పైర్లు ఎండిపోతున్నాయి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే సందర్భంలో ఎరువులకు, గొర్రెలకు వ్యాధులుపోకి ఒక్కొక్క గ్రామంలో వందల సంఖ్యలో చచ్చిపోతున్నాయి. ఈ లాంటి వ్యాధి ఎలా సంక్రమిస్తుందో ఏదోమూల వస్తున్నది కానీ వ్యాధి నివారణకు పశువైద్యులు వెళ్ళి కారణం తెలిపి చికిత్స చేయటంలేదు ఈ వ్యాధికి చికిత్స చేయటంవల్ల అనర్థాలు వస్తాయనీ, పశువుల దర్శం చెడిపోతుందని, నూడిలో వున్న గొర్రెలు, పశువులు కడుపులో పిండం కరిగి పోతుంది. వర్షాలు లేకపోవడానికి, వ్యాధి రావడానికి కారణం గ్రామదేవతలకు అగ్రహం కలుగుచున్నదనేనని అందోళన చెందుతున్నారు. మూఢనమ్మకాలతోవున్న ప్రజలు గ్రామంలో ఇటీవలి జరిగిన వెంటనే దగ్గరలోవున్న స్వామిజీ దగ్గరకో వాచకాలు వేసే వారి దగ్గరకోయిరు కలుముముల చెల్లించుకొనగా రూపాయల ఆశతో ఎవో ఒక పేరు లేదా పూజకి అక్కడనో ఈ ప్రక్కనో ఇల్లులవాడు చెడుగు చేశాడని చెప్పడం అగ్రహోపశమనమైన గ్రామప్రజలు ఊళ్ళోని అమాయకులను చిత్రహింసలకు గురిచేయడం జరుగుతుంది నేను నిజామాబాద్‌లోవున్న రెండురోజుల్లోనే యిలాంటి కేసులు నాలుగు మూడు విధితంగా దెబ్బలు తిన్నవాడు వచ్చి చెప్పాడు ఇన్ని జరుగుతున్నా పోలీసులు గానీ, ప్రభుత్వంగాని పట్టించుకోకపోవడం విచారకరం. ఈ మధ్యకాలంలోనే దడ్‌పల్లి, దమన్న పేట, అర్సాన్‌పల్లి, పెద్ద వార్గాడ్, పొన్నాకాపేట గడికోర్, తుంబల్ నిరిపురం, మెట్రాజు పల్లెలో యిలాంటివి జరిగాయి.

దడ్‌పల్లిలో ఒక అమాయక యువకున్ని అనుమానించి ఎట్టుకుంటే, అభిమానంతో అతను పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పాడు అలాగే మెట్రాజుపల్లెలో ఒకవ్యక్తిని తండ్రి గొనసంచిలో వేసి ప్రక్కనున్న రాయిపల్లి ఎడ్డకారని, యీకేసు సందర్భంలో కొంత మందిని అరెస్టు చేశారని చెప్పాడు దెబ్బలు కొట్టడం, దిగాజిల్లు రూపంగానందిలరూపాయలు వసూలు చేయడం జరుగుతుంది బాణావతి, కొలుపు చెప్పే వాళ్ళకు, మోసగాళ్ళులైన జ్యోతిష్కులకు గిరాకి పెరిగింది. అనంతగిరిలో వున్న ఒక వ్యక్తి కు. ఇలు తీసుకొని ఏదో చెప్పడం దాన్ని ఆధారంగా ప్రజలు సమ్మోహితులవుతున్నారు మూఢనమ్మకాలు, అవివేకం యింకా నిజామాబాదు జిల్లాలో ముఖ్యంగా నిజామాబాద్ ఆర్మూర్ తాలూకా ప్రతి గ్రామంలోను వ్యాపించి వున్నాయి. ఎతిరోజూ ఈలాంటి కేసులుఎక్కడోవుకున్నాయి సంబంధం లేనట్లుగా పోలీసులు ప్రవర్తించడం - ఎక్కడైతే సిబ్బంది గ్రామాలకు వెళ్ళకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

ప్రభుత్వం వెంటనే తక్షణ చర్యలు తీసుకొని, వ్యాధుల నివారణకు, మూఢనమ్మకాలతో జరిపే అక్రమాలను అరికట్టాలని కోరుతున్నాను.

విద్యుత్ ఛార్జీల తగ్గింపుకై విజ్ఞప్తి

చిత్తూరుజిల్లా ప్రతినిధివరంచే

హైదరాబాద్, ఆగస్టు 1

విద్యుత్ ఛార్జీలను 15 పైసలకు నుంచి 8 పైసలకు తగ్గించాలికోరుతూ ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డికి చిత్తూరు జిల్లాకు చెందిన వ్యవసాయ విద్యుత్ వినియోగదార్ల ప్రతినిధులు, లెటర్లిచ్చారు నిన్న ఒక మెమొరాండం సమర్పించారు

ఈ ప్రతినిధి వర్గంలో శాసనమండలి సభ్యులు శ్రీ పి. రాజగోపాలనాయుడు, కమ్యూనిస్టు శాసన సభ్యులు శ్రీ జి శివయ్య ఉన్నారు

రాజమండ్రిలో చౌకడిపోల అవశ్యకత

సబ్ కలెక్టర్‌కు మెమొరాండం

రాజమండ్రి, జులై 30

పట్టణంలో విద్యాం, వస్త్రదినుసులు, ముఖ్యంగా సమేత ఉలవల ధరలు పెరిగిపోయాయి దృష్ట్యా, వెంటనే చౌకడిపోలు స్థాపించాలని కోరుతూ, రాజమండ్రి పట్టణంలో రెండు వేల సంతకాలను వివిధ వార్డులలో సేకరించి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ముళ్ళపూడి సూర్యనారాయణ, ప్రేమ్ యూనియన్ కౌన్సిల్ తుపాకుల శ్రీ ఎ పి రామణయ్య, శ్రీ వాసంపల్లి వీరాస్వామి యువజన సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కొయ్యాని అప్పారావు, శ్రీ మద్దూరి ఏసుకొండలు, శ్రీ కందాం కలిసి మూర్తిగారలు నేడు స్థానిక సబ్‌కలెక్టర్ శ్రీ ఉజ్జ్వల కాంతిరేకి ఒక మెమొరాండం సమర్పించారు

శ్రీ సబ్‌కలెక్టర్ ఆగస్టు మొదటివారంలో పట్టణంలో ఉపకడిపోలు స్థాపించడానికి నిర్ణయం జరిగిందని, ఎన్నదిమనుల విషయంలో జిల్లాలెక్టర్‌గారితో సంప్రదించగలనని తెలియజేశారు

భీమవరంలో రు. 10 వేల విలువైన బంగారం స్వాధీనం

(విశాలాంధ్ర విలేకరి)

భీమవరం, ఆగస్టు 1

భీమవరంలో బంగారు వ్యాపారి శ్రీ కొమ్మూరి త్యాగరాజు నుండి సుమారు రు 10 వేల విలువగల 200 గ్రాముల స్వచ్ఛమైన బంగారాన్ని సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు

గుంటూరునుండి ఎక్సైజు అధికారులు శ్రీయుతులు కె. సుందరరావు, వి జయగోపాల్ యం మాధవరావులు భీమవరం వచ్చి కఠినాపేపుంచి త్యాగరాజు దగ్గర శ్రీ త్యాగరాజునుండి బంగారం రాశిని స్వాధీనం చేసుకున్నారు

బంగారం నాలుగు కడ్డీల రూపంలోను, వస్తువుల రూపంలోను వున్నది రెండు వెండిగ్లాసులను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు

శ్రీ బొండా నాగేశ్వరరావు కొట్టో శ్రీ త్యాగరాజు పనిచేస్తున్నాడు

వినుకొండ పోలీసు కస్టడీలో వ్యక్తి మృతి

శాసనమండలిలో హోంమంత్రి ఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఆగస్టు 2

వినుకొండ తాలూకా విరగపాలెంపల్లెకు చెందిన శ్రీ మెకం అంజయ్య అనే వ్యక్తి వినుకొండ పోలీసు కస్టడీలో మరణించాడని నేడు శాసనమండలిలో హోంమంత్రి శ్రీ వెంగళరావు అంగీకరించారు

వినుకొండ ప్రభుత్వవైద్యశాలకు శవపరీక్ష జరిపి, శరీరంపై తగిలిన గాయాలవల్ల శ్రీ అంజయ్య మరణించినట్లు తన రిపోర్టులో తెలిపారని మంత్రి చెప్పారు.

కమ్యూనిస్టుసభ్యులయిన శ్రీ వై. వి. కృష్ణారావు సమాధానంగా మంత్రి పై ప్రకటించారు.

నేర పరిశోధన సి ఐ డి, శాఖ జరిపిన దర్యాప్తులోనూ మెజిస్ట్రేటు దర్యాప్తులోనూ శ్రీ అంజయ్య పోలీసు కస్టడీలోనే మరణించినట్లు తేలిందని చెప్పారు

ఈ సంఘటనకు సంబంధం వున్న ఒక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టరు సస్పెండు, ముగ్గురు పోలీసు కానిస్టేబుల్సు సస్పెన్షన్‌లో వుంచడం జరిగిందని, ప్రస్తుతం వీరిపై డిపార్టుమెంటు పరమైన విచారణ జరుగుతున్నదని ఆయన చెప్పారు.

రాజకీయ నాయకులకు సత్యాగ్రహులకు బేడీలు

రాష్ట్రంలో ఇటీవల జరిగిన బూపోరాట సందర్భంగా అరెస్టు కావడిన కొంతమంది రాజకీయ నాయకులకు, సత్యాగ్రహులకు బేడీలు వేయటం జరిగిందని నేడు శాసనమండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానమిస్తూ హోంమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

వీళ్ళకి తప్పనిసరికాని పరిస్థితులలో మాత్రమే కొంత మంది ప్రమాదకరమైన ఖైదీలకు బేడీలను వేయటాన్ని విరమించే సమస్యేలేదని మంత్రి అన్నారు.

స్థానిక పరిస్థితులను బట్టి బేడీలు వేయాలా, లేదా అనే సమస్యను కాలాలా అధికారికి వదిలివేయబడిందని ఆయనన్నారు.

శాంతియుతంగా నిర్వహించిన సత్యాగ్రహం జరిపిన వారినూ పట్టాన్ని దిక్కరించినవారినేనని ప్రతిపక్ష సభ్యుల సమాధానంగా ఆయన అన్నారు ఇటువంటి వారికి బేడీలు వేసే సమస్యకు కూడా కాలాలా అధికారికి వదలి వేయబడిందని మంత్రి చెప్పారు

రాజకీయ నాయకులు, సత్యాగ్రహులను బేడీలు వేయటమై, ప్రతిపక్షం చేసిన ప్రతిపాదనలను మంత్రి తిరస్కరించారు.

టైర్ల ఫ్యాక్టరీకి కేంద్రం అనుమతి

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యాభివృద్ధి కార్పొరేషన్, స్టీల్, టూబులు ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని ముఖ్యమంత్రి తరుపు శ్రీ కోట రామస్వామి నేడు శాసన మండలిలో తెలియచేశారు.

దీని నిర్మాణానికి రు 7 కోట్లు పెట్టుబడి పెట్టవలసి వుంటుందని, 700 మందికి ఉద్యోగావకాశ కల్పించబడుతుందని ఆయన చెప్పారు.

అనుమతి పత్రాలు కూడా అందాయని, విదేశీయుల సహకారంతో దీనిని నెలకొల్పాలని బడ్జెట్ ప్రతిపాదించిన ఆయన చెప్పారు ఈ ఫ్యాక్టరీకి రు 1 కోట్లు పెట్టుబడి అవసరమౌతుంది

కొన్ని భారతీయ సంస్థలు భాగస్వామ్యం కావాలని కోరామని అయితే వాటి వివరాలు యింకా అందలేదని ఆయన చెప్పారు.

నైలాన్ ఫిలమెంట్ యూనిట్

నైలాన్ ఫిలమెంట్ యూనిట్‌ను నెలకొల్పేందుకు అనుమతించడంవలసిందిగా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టిందని నేడుశాసన మండలిలో ముఖ్యమంత్రి తరపున శ్రీ కోట రామస్వామి తెలియచేశారు

శ్రీ రాజగోపాలనాయుడు ప్రశ్నకు సమాధానంగా మంత్రిపై విషయం చెప్పారు, కేంద్ర ప్రభుత్వ అనుమతికోసం ఎదురు చూస్తున్నామని ఆయనన్నారు.

యూనిట్ నిర్మాణం వల్ల 200 మందికి ఉద్యోగవకాశ కల్పించబడుతుంది. ఈ యూనిట్ నిర్మాణానికి 9 కోట్ల రూపాయలు అవసరమవుతాయని, దీనికి సంవత్సరానికి 6 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా వేయబడిందని మంత్రి చెప్పారు

మహాద్రిగడలో భవనాల నిర్మాణం పూర్తి

మహాద్రిగడ రిజర్వాయర్ ప్రాజెక్టు అప్రోచ్‌రోడ్డు, రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ భవనాల నిర్మాణం పూర్తయిందని నేడు శాసనమండలిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తరపున శ్రీ కోట రామస్వామి తెలియచేశారు.

కేంద్రానికి బీహార్ విజ్ఞప్తి

రు. 10 కోట్ల గ్రాంటుకై

న్యూఢిల్లి, ఆగస్టు 1

రాష్ట్రంలో వరద విధ్వంసక సహాయ కార్యక్రమాలను అమలుపరచే నిమిత్తం రు. 10 కోట్ల గ్రాంటును మంజూరు చేయవలసిందిగా బీహార్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది

గందరగోళం

(1 వ పేజీ తరువాయి)

ఇద్దరు వ్యక్తులను ఖూనీ చేసి పోలీసులు వారి ప్రాణాలను బలిగొన్నారని శ్రీ శివయ్య అన్నారు.

శ్రీ వెంగళరావు చదివిన రిపోర్టు అంతా బూటకమని, తాను రుజువు చేయగలనని శ్రీ శివయ్య సవాలు చేశారు.

ప్రత్యేక కక్షతో పోలీసులు గురిచూసి ఆ వ్యక్తులను కాల్చివేసారని; న్యాయ విచారణ జరిపిస్తే సత్యం బయటపడుతుందని మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఆర్ సత్యనారాయణరాజు అన్నారు

ఒకరిద్దరిని కాల్చి దంపితే అక్కడి గుమిగూడిన జనాన్ని లొంగదీసుకోవచ్చనే దుర్బుద్ధితో పోలీసులు కాల్పులు జరిపి ప్రజా నీకాన్ని భయోత్పాతులను చేశారని, ఇలా ప్రజల ప్రాణాలను పోలీసులు తుపాకీ మందు దయాదాక్షిణ్యాలకు వదలివేస్తే రక్షణ యేమిటని శ్రీ రామారెడ్డి అన్నారు

మేజిస్ట్రేటు విచారణ జరిపి సమర్పించిన నివేదికను సభయందు వుంచాలని నీండికేట్ నాయకులు డా॥ టి వి యస్ చలపతిరావు కోరారు

మంత్రి వెంగళరావు లేచి న్యాయ విచారణ జరిపే పరిస్థితిలేదని, మెజిస్ట్రేటు సమర్పించిన రిపోర్టు రహస్యమైనదని కనుక సభ ముందు వుంచేది లేదని అనటంతో ప్రతిపక్ష సభ్యులంతా ఒక్కుమ్మడిగా లేచి కోపోద్రిక్తులై మంత్రి ప్రకటనను సవాలు చేశారు

స్పీకరు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి తోడ్పాటు కల్పించుకొని సాధారణంగా ఎంక్వయిరీ తన క్రింది అధికారులు పంపిన రిపోర్టులపై ఆధారపడి శాసనసభలో సమాధానం చెబుతారని, అలాగే సభ్యులు కూడ తమకు పరోక్షంగా వచ్చిన సమాచారాన్ని ఆధారం చేసుకొని సవాలు చేయడం, ఆరోపణ చేయడం మామూలు అని అన్నారు

పునర్విచారణకు విజ్ఞప్తి

అట్టి పరిస్థితులలో పునర్విచారణ జరిపించవలసిందిగా స్పీకరు అడేశించి సభ్యులహక్కులను రక్షణ కల్పించవలసిందిగా ముఖ్యమంత్రి పక్ష నాయకులు శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు కోరారు.

దానిపై స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఇలా అన్నారు

'మొదటి విచారణ జరిపినవ్యక్తికేకాక మరో వ్యక్తిచే మళ్ళీ విచారణ జరిపించవలసిందిగా మాత్రమే తాను మంత్రిని కోరగలనని, అయితే దానిని తప్పనిసరిగా మంత్రి పాటించవలసిన అవసరం శాసనసభ నిబంధనల ప్రకారం లేదు

స్పీకరు చేసిన సూచనను పలువురు ప్రతిపక్ష సభ్యులు అంగీకరించారు దానిని హోంమంత్రి కూడ అంగీకరించవలసిందిగా కోరారు.

అందుకు చట్టం ప్రకారం వీలు లేదని, ఒక న్యాయం మేజిస్ట్రేట్ రిపోర్టును ప్రభుత్వం అంగీకరించిన తరువాత మళ్ళీ అదే సంఘటనలపై విచారం జరిపించడానికి పోలీసు చట్టం అంగీకరించదని అన్నారు.

దానిపై మళ్ళీ ప్రతిపక్ష సభ్యులు ఉద్రిక్తులయ్యారు అప్పుడు శ్రీ కె. గోవిందరావు శాసనసభ్యులతో కూడిన ఒక కమిటీని వేసి విచారణ జరిపించవలసిందిగా స్పీకరును కోరారు.

అటి సూచనను ప్రతిపక్ష నాయకులు శ్రీ సూరల రామచంద్రారెడ్డి బలపరిచారు.

దానిపై స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి శాసనసభ నిబంధనల ప్రకారం ఇట్టి సంఘటనలపై విచారణ జరిపేందుకు శాసన సభ్యులతో కూడిన కమిటీని వేసే అధికారం తనకు లేదని, అయితే ఎవరైనా సభ్యులు ఒక కమిటీని చేయవలసిందిగా తీర్మానం రూపంలో నోటీసు యివ్వ వచ్చని, ఆ తీర్మానాన్ని తాను సభ ముందుంచి సభ అంగీకరిస్తే అప్పుడు కమిటీని ఏర్పాటు చేయగలమని అన్నారు.

ఈ విధంగా గంటకు పైగా వాగ్వివాదాలు జరిగినా ఈ విషయమై యేమీ తేలక పోవటంతో సభ్యులు మళ్ళీ ఉద్రిక్తులై న్యాయ విచారణ జరిపించాలని పట్టుబట్టారు.

చైనా తిరస్కృతి

అణ్వాయుధ దేశాల సమావేశానికి

పెకింగ్, ఆగస్టు 1

సోవియట్ యూనియన్ ప్రతిపాదించిన అయిదు అణ్వాయుధ దేశాల సమావేశాన్ని చైనా నిర్ద్వంద్వంగా తిరస్కరించిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జులై 30 వ తేదీన అంటే "విముక్తి సైన్యం" 40 వ వార్షికోత్సవ సందర్భంగా పై ప్రతిపాదనను తిరస్కరిస్తూ చైనా ప్రభుత్వం పెకింగ్‌లోని సోవియట్ రాయబారికొక పత్రాన్ని అంద చేసిందని పి. టి. ఐ విలేకరి రాస్తున్నాడు.

తాను దగ్గర ఉన్న అణ్వాయుధాలను తాము మొదట ఉపయోగించబోమని సోవియట్, అమెరికా ప్రభుత్వాలు హామీ ఇవ్వాలని మరొక ప్రకటనలో చైనా విజ్ఞప్తి చేసింది.

వియాయుధీకరణ సమస్యపై జరిగే చర్చల్లో అణ్వాయుధ రహిత దేశాలు పాల్గొనకపోతే తాము ఆ చర్చల్లో పాల్గొనడానికి ఏ పక్షపు తుల్లనూ అంగీకరించమని చైనా తెలిపింది.

1971 ఆగస్టు నెల మేజరు వేలంలు

1. 2-8-1971
ఉదయం 10-30 — డీసీ డేవ్ డిపో, కల్కా
వేలం వేయు స్టోర్సు: విస్కాన్ & విల్లీస్ జీప్, విస్కాన్ ట్రక్ టి యం వి లారీ, ఇంటర్‌నేషనల్ హార్వెస్టర్, దాడి & బెడ్‌ఫోర్డ్ డివ్వర్, ఇంజర్‌సర్‌రాండ్, ఎయిర్ కంప్రెసర్, పై అన్‌బిర్‌లారీ డ్రిల్ & రిఫ్రిజిరేటర్ మొదలగునవి.
వేలందారు, మెస్సర్స్ సోమనాథ్ దాదా & కం; అమృత్ సైడ్ మయి హిరాసింగేట్, జలంధర్.

2. 4-8-1971
ఉదయం 10 గంటలు: మదురు అర్డినెన్స్ డిపో వద్ద
వేలం వేయు స్టోర్సు: కేబుల్స్ - 1807 మీటర్లు డిస్క్ రికార్డింగ్ : 39133 నెంబర్లు
వేలందారు; మెస్సర్స్ పి. టి. రామకృష్ణ జైట్లీ & కం; 4127 నయాబజార్, ఢిల్లీ.

3. 5-8-1971
ఉదయం 11 గంటలకు: పి. ఒ. డి ఆగ్రా.
వేలం వేయు స్టోర్సు: ప్రైమింగ్ నెట్స్, పెర్సినల్ అక్టివ్ యూనిట్స్, వాటర్‌వాల్వ్‌లు యూనట్స్ పెరి ఫారేర్స్ - కీ లోడ్డులు, రిపేర్ - పారెబర్స్, సెల్ఫ్ క్యాలియర్, పెర్సినల్స్ యూనిట్లు ఫొటోట్రాన్స్ (నీరు, స్వీడిబోర్డు & ఇంజన్ పెట్రోలు, బోల్టులో బేస్‌లైట్, ప్లాటినం స్క్రేప్, రాడార్ స్క్రేప్, రిస్ట్ & పాకెట్ వాచీలు, వాల్వ్ ఎలక్ట్రికిక్స్ & ఏరియర్ కపిలింగ్ స్ట్రాప్ క్యారియింగ్ కాన్సెప్టర్స్ & ఇతర మిస్‌లేనియస్ స్టోర్సు
వేలందారు: మెస్సర్స్ పి డి. రామకృష్ణ జైట్లీ & కం; 4127, నయాబజార్, ఢిల్లీ.

4. 7-8-1971
ఉదయం 10 గంటలు: పి. యస్. డి మీరట్‌కాన్ట్.
వేలం వేయు స్టోర్సు: విల్లీస్‌కారు, మోటారు సైకిల్స్ టి యం. వి. యస్ /మాన్. యస్./బేకర్ & దాడి లారీలు.
వేలందారు మెస్సర్స్ ధెరు మార్ కపూర్ & సన్స్, 69, జి వి. రోడ్, ఢిల్లీ

5. 10-8-1971
ఉదయం 10 గంటలు: నెంబరు 2 పాల్వేజి యూనిట్ సూరనస్సీ జలంధర్.
వేలంవేయు స్టోర్సు: ధ్యాన్‌లీలు - 7200 నెంబర్లు 412 000 కిలోలు. స్క్రాప్ - 3400 కిలోలు.
వేలందారు: మెస్సర్స్ కనాల్ సన్స్ & కం., ఎ-1, జంగ్‌పుర ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ.

6. 11-8 1971
ఉదయం 9.30
వేలంవేయు స్టోర్సు: ఒ. టి. జి. ఎర్నాకోట్
విల్లీస్ కారు, మోటారు సైకిళ్ళు విస్కాన్ ట్రక్కులు టి యం వి. డాడ్జి లారీలు పరియు హైయాటిలి చెసర్‌లెట్ కాన్సు
వేలందారు; మెస్సర్స్ కనాల్ సన్స్ & కం, ఎ-1, జంగ్‌పుర ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ.

7. 12-8-1971
ఉదయం 11-30; 42 వెహికాయ్ ఉద్దమ్‌పూర్.
వేలంవేయు స్టోర్సు: 4x4 టి. యం. వి. లారీలు - 34 నెంబర్లు విస్కాన్ ట్రక్కులు - 3 నెంబర్లు
లేలందారు మెస్సర్స్ కనాల్ సన్స్ & కం. ఎ-1 జంగ్‌పుర ఎక్స్‌టెన్షన్, న్యూఢిల్లీ.

8. 24-8-71 ఉ॥ 10 గం.
వేలం వేయు స్టోర్సు: పి. వి డి ఢిల్లి, కన్నాట్.
మోటార్ సైకిళ్ళు, పోర్ & పవర్‌లెట్ ట్రాక్టర్, బాసిక్ డాడ్జి ట్రక్ డాడ్జి, ఫోర్డ్, బెడ్‌ఫోర్, యస్. డబ్ల్యు డి, డాడ్జి యస్/మాన్, యస్/బేకర్ & టి యం వి లారీలు, ట్రైలర్లు మొదలగునవి
వేలందారు: మెస్సర్స్ లంగి లాల్స్, ఎ-452, డిఫెన్స్ కాలని, న్యూఢిల్లి

9. 25-8-71
ఉదయం 10 గం.
వేలం వేయు స్టోర్సు: పి. ఒ. డి. ఢిల్లి. కన్నాట్
యం టి స్పేర్స్ & వెహికల్స్
వేలందారు: మెస్సర్స్ చెలుమారి కపూరి & సన్స్ 66జి వి. రోడ్, ఢిల్లీ.

10 26-8 71
ఉదయం 10 గం.
వేలం వేయు స్టోర్సు: పి. ఒ డి కాన్పూర్
1. లాండ్ హాంగింగ్ చిమ్నీ
2 బవరాల్ దేవియమ్ ప్లాస్ & ట్రౌసర్స్
3. ట్రౌసర్స్ ఫ్రిర్.
4. సర్వీస్ బాడ్జి బ్యాడర్స్, స్క్వాడ్
వేలందారు; మెస్సర్స్ సోమనాథ్ దాస్ & కం, అమృత్ సైడ్ మయిహిరాసింగేట్ జలంధర్.

11 26-8-71
ఉదయం 10
వేలం వేయు స్టోర్సు: పి ఒ. డి చెన్నై (యు. పి.)
మోటారు సైకిళ్ళు, యస్. యస్ యస్. & విస్కాన్ కారు, టి యం వి, యస్/మాన్ బెడ్‌ఫోర్డ్ లారీలు, సైర్సులారీ, సైర్సులారీ ఫ్లాట్ ఫ్రేమర్, బిల్డింగ్ మ్రాలు ఇతర మిస్‌లేనియస్ స్టోర్సు
వేలందారు: మెస్సర్స్ సోమనాథ్ దాస్ & కం, అమృత్ సైడ్ మయి హిరాసింగేట్ జలంధర్.

12 27-8-1971
ఉదయం 10-00; ఎ. యస్ ఫ్లాస్, మనోర్ (యు పి)
వేలంవేయు స్టోర్సు: ఎయిర్ క్రాఫ్ట్ స్పేర్సు & ఎక్విప్‌మెంట్స్.
వేలందారు: మెస్సర్స్ సోమనాథ్‌దాస & కం. అమృత్‌సైడ్ మయి హిరాసింగేట్, జలంధర్.

నోట: పలుచోటుల సంబంధించిన ఇతర వివరాలు, రెజులాగులు లేదా వేలందారు మండి నేరుగా పొందవచ్చును

డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్స్
డిస్పోజల్స్ డైరెక్టరేట్, న్యూఢిల్లి

davp. 71/177

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(అటవీశాఖ)
సామిల్లు డివిజన్-రాజమండ్రి

వేలం నోటీసు

సామిల్లు డివిజన్ కలప వేలం నోటీసు నిబంధనల ననుసరించి, రాజమండ్రి (రూరల్) దవళేశ్వరం కలపడిపోలో నిల్వయుండబడిన సుమారు 900 ఘ॥ మీ॥ మాదుజాతికలపలాట్లుపారీనాడి 18 8 71న ఉదయం 10 గంటలకు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రివారిచే గాని, వారి అనుమతి పొందిన మరొకరిచే గాని బహిరంగముగా వేలం చేయబడును.

2) వేలంలో పాడదలచినవారు, పాటకు పూర్వం రూ. 300/- లు ధరావతు కట్టవలెను, ఒక లాటు కంటే హెచ్చు పాట దారుడు అయినచో మరియొక లాటు పాడదలచిన ప్రతిలాటుకు రూ. 300/- లు ధరావతు కట్టవలెను హెచ్చు పాటదారుడు ఆ వేలంలో పాట ముగింపు అయిన వెంటనే ధరావతుగాక పాట మొత్తంలో 1/10 వంతు సొమ్ము చెల్లించవలెను. పాట సొమ్ము ధరావతుకు మించనిచో మిగిలిన సొమ్ము పాట ముగింపు అయిన వెంటనే వాపసు చెయబడును. ఇతర షరతులకు జిల్లాఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి లేక రేంజి ఆఫీసరు, ప్రభుత్వ కలప డిపో, రాజమండ్రిలో గాని తెలుసుకొన వచ్చును

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీ రాజాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదార్లు మరియు భవనములశాఖ
సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయం-కాకినాడ.

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద తెలుపబడిన పనికి సీలుచేసిన టెండర్లు మొదటి తరగతిలో రిజిస్టరైన కాంట్రాక్టర్ల వద్దనుండి, వేరు పొందిన పరకముల నుండియు మరియు చీఫ్ ఇంజనీరు వారి అనుమతి పొందినవారి నుండియు, కాకినాడ రహదార్లు భవనములు శాఖ సూపరింటెండింగు ఇంజనీరుగారిచే 21-8-1971 నేటి మధ్యాహ్నం 3.00 గంటల వరకు తీసికొనబడును. మరియు అదే రోజు మధ్యాహ్నం గం 3.30 లకు టెండర్లు తెరువబడును

వ. నెం.	పని పేరు	ధరావతు సొమ్ము రూ॥లు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (అర్ & బి)	టెండరు షెడ్యూలు ఖరీదు రూ॥లు	పని పూర్తి చేయు కాలం
1.	మద్రాసు, కలకత్తా రోడ్డు పై 508/3లో విశాఖపట్టణం, తుని నెత్తంము కొద్దూరో గోనసనీపై వంతెన కట్టుటకు (రెండవ పర్యాయంపిలచుట)	63,200	కాకినాడ	103 పేజీలు రూపాయలు 24 రూపాయలు	

టెండరు ఫారములు కావలసు దరఖాస్తులు పూర్తిచేసి పంపుటకు ఇంజనీరు వి.వర్క్స్ వి. (అర్ & బి) కాకినాడ వారికి టెండరు ఫారములందు 111 other remittances, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (అర్. & బి) కాకినాడ పేరుమీద డ్రాఫ్టు పంపి ఆలా నాతో జతపరచి 10-8-71. 5.00 P. M లోపల ఎంపబడినవి టెండరు ఫారములు 12-8-71 నుండి 18-8-71 వరకు పై సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయంలో యివ్వబడును. టెండరు ఫారములు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరువారు అధికారము కలిగియున్నారు

సూపరింటెండింగ్ ఇంజనీరు (-ం & బి),
కాకినాడ.

అపోలో వ్యోమగాములచే

అపినైన్ పర్వతంపై చంద్రశిలల సేకరణ

హోస్టన్, ఆగస్టు 1

అపోలో వ్యోమగాములు ఈ రోజు ఎత్తయిన అపినైన్ పర్వతం వద్దకు కారులో వెళ్ళి అక్కడ సౌర కుటుంబం జనన రహస్యాలను విప్పిచెప్పగలవని భావిస్తున్న చంద్ర శిలలను, ధూళిని సేకరించారు

వీరు కొలుపు సక్రమంగా ఎనిచేస్తున్నందువల్ల వ్యోమగాములు ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా చురుగ్గా కారును నడుపగలిగారు

వీరు ఈ రోజు చంద్రశిలలు సేకరించిన ప్రదేశం చంద్రనౌక ఫ్యాక్టరీ దిగిన స్థలానికి సరిగ్గా 6 కిలోమీటర్ల దూరంలో ఉంది

వ్యోమగాములు గంటకు పది పదకొండు కిలోమీటర్ల వేగంతో కారును నడిపారు 'కారు బాగా పనిచేస్తున్నదని' కమాండర్ స్కాట్ క్రిందికి వర్తమానం పంపారు.

అపినైన్ పర్వతంవద్ద చంద్రశిలలను, ధూళిని సేకరించిన తర్వాత వారు అక్కడ ఉన్న ప్రదేశాలను టెలివిజన్‌తో ఫొటోలు తీశారు. ఫొటోలు నిన్నటి లాగే చాలా స్పష్టంగా వచ్చాయి

పర్వతారోహణ ప్రారంభం

తర్వాత వ్యోమగాములు కారును పర్వతం వద్ద అపి అపినైన్ పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించారు పర్వతం చాలా ఎటవాలుగా వున్నందువల్ల వారు బాగా ముందుకు వంగి, మోకాళ్ళు వంచి నడవవలసి వచ్చింది

అలా అతి కష్టంగా నడిచివెళ్ళిన స్కాట్ ఒకచోట కింద పడ్డాడు, అయితే సహవ్యోమగాము ఇర్విన్ సాయంతో అయన వెంటనే లేచాడు "వెనక్కు వెడేవు జాగ్రత్త" అంటూ ఒకరి కొకరు పదే పదే హెచ్చరించుకుంటూ వారు పర్వతారోహణ సాగించారు

వ్యోమగాములు 'స్పర్' అనే చంద్ర లిపం వద్దకు వెళ్ళి అక

పుస్తకములు

తెలుగులో రేడియో మెకానిజం ఇంటివద్దనే నేర్చుటకు తగిన పుస్తకములు. వెల: రు 22

సుభాష్ రేడియో హౌస్,
నరసరావుపేట (పోస్టు), నల్లగొండజిల్లా.

కనబడుటలేదు

తోట సీతారామయ్య వయస్సు 50 వంద త్సరాలు బుద్ధిచేయి పిచ్చువడిపోయినది. ఆంధ్రదేశమంతా తెల్లగా ఉన్నది. దిగంబరంగా ఉన్నాడు. మతి స్థిమితంలేదు. ఈనెల 1 వ తేదీనుండి గుంటూరు ప్లిషన్‌వద్ద ఉన్నట్లు తెలిసినది. అచూకీ తెలిసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.

తోట నరసయ్య,
అటీడు, తీపనరం తాలూకా.

ప్రకటన

ఇందుమూలకముగా సమస్తమైనవారికి తెలియజేయునదేమనగా, నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా కందిబండ గ్రామ కాపు స్థడను N. (నర్సిరాజు) అప్పగారి వింశోరావు S/o. వెంకట నరసింహారావు సగు నేను నాగార్జునసాగర్ P. W. D. ఇంజనీర్. మిర్యాలగూడెం కార్యాలయం వారినుండి హుజూర్‌నగర్ తాలూకా హుజూర్‌నగర్ to దింతనాల వయా పేళ్ళ చెర్లపల్లి హుజూర్‌నగర్ to మట్టపల్లి వయా మట్టంపల్లి రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు పొంది యుంటిని. అట్టి నిర్మాణము చేయించుటకు నాకు తగిన నా సర్వీస్ అఫ్ ఎజెంటుగా వ్యవహరించుటకు హుజూర్‌నగర్ కాపురస్తులు బోయగుంటి లెట్ పిల్లయ్యగారి కుమారుడు రామయ్యగారిని ఏర్పాటు చేసి అందుకు క్రమమైన పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును వ్రాయించి హుజూర్‌నగర్ సబ్-రిజిస్ట్రారు కార్యాలయంనందు నెం 1/1371. బుక్ నెం. IV వాల్యూం 3 దేదీన 16.17. 1971 జనవరి 6 వ తేదీ రాజలాలిజస్ట్రీ చేయించి ఇచ్చి యుంటిని సదరు వ్యక్తులు పోయగబోవుచున్నారు కనుక సరియైన వ్యవహారిలనందున వారిని నా పవర్ ఆఫ్ ఎటార్నీ హోదానుండి తొలగించి అందుకు క్రమమైన రద్దుపత్రాన్ని దేదీన 15.7.71 న హుజూర్‌నగర్ సబ్‌రిజిస్ట్రారు కార్యాలయమున రి. నెం 10/71, బుక్ IV వాల్యూం 3, రాజలాలిజస్ట్రీ చేయించినాను

రావు. నాకును నదరు పోతుగంటి రామయ్యగారికి ఎవరూ వ్యవహరించ కూడదని ఇందుమూలకముగా సమస్తమైనవారికి తెలియచేయుచున్నాను అట్లు ఎవరైనా వ్యవహరించినను నేను దాయ్యత్వము కానవి తెలియ జేయుచున్నాను.

ఇట్లు
కందిబండ. నాగేశ్వరావు
రి. 10.7.71. అనదగిన నరసింహారావు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్‌శాఖ: ప్రాజెక్ట్స్‌వింగ్

టెండరు నోటీసు

No. D 2/3/71-72

రంగులు సున్నము చేయుటకు నీటిపేపిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్‌షాప్ & మెషినరీ డివిజన్, లింగంగుంట్ల (వయా) నర్సరావుపేట, గుంటూరుజిల్లా (ఆంధ్రప్రదేశ్) వారిచే ది 20.8.1971 నాయంత్రము 3.00 గంటలవరకు తీసుకొనబడి, తిరిగి అదేరోజు సాయంత్రము 4.00 గంటలకు తెరువబడును.

అభిలాష గల పెండరుదార్లు పెండరు షెడ్యూళ్ళ కొరకు పెట్ ఒకటికి రు. 5.15 (అయిదు రూపాయల ఎదునైదు పైసలు మాత్రము) 'తిరిగి యివ్వబడదు) పే అండ్ అకౌంట్ ఆఫీసర్, యస్. యస్. (ప్రాజెక్ట్స్) లింగంగుంట వారిపేర గుంటూరు జిల్లా నర్సారావుపేట స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మీద డిమాండ్ డ్రాఫ్టు తీసి దరఖాస్తుకు జత రచి పంపాలి పరుచుకును. నిబంధనలతో నున్న పెండరు షెడ్యూళ్ళను యీ క్రింది సంకలంచాదానుండి ఆఫీసు పనివేళలలో ది 6.8.71 నుండి 11.8.71 వరకు పొంద వచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
వర్క్‌షాప్ & మెషినరీ డివిజన్
లింగంగుంట్ల

టెండరు నోటీసు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, విజయవాడ

పులిజిగా మీగడ తీసిన పాలు యీ దిగువ పేర్కొన్న పాలశీతల కేంద్రములకుండి కొనుగోలు చేయుటకు సీలుచేసిన టెండర్లు 17-8-71 వ తేదీన తెరువబడును.

నెం.	పాలశీతల కేంద్రములు	టెండరర్లు చెల్లించ వలసిన ఎర్నెస్టుమనీ డిపాజిట్టు	సెక్యూరిటీ డిపాజిట్టు
		రు.	రు.
(1)	హనుమాన్ జంక్షన్	300/-	500/-
(2)	కొల్లూరు	300/-	500/-
(3)	వీరంకిలాకు	300/-	500/-

సెక్యూరిటీ డిపాజిట్టు టెండరు అంగీకరించువారు మాత్రమే చెల్లించవలయును.

టెండరు వివరములు:

అమ్మబడు చిరునామా 10-8-71
తీసుకొనబడు గడువు 17-8-71
తెలియజేయు తేది 17-8-71

టెండరు ఫారములు రు. 1.00 పైసలకు ప్లాంటు మేనేజరు, పాలపొడి కర్మాగారము, విజయవాడ-1 వారి కార్యాలయమునుండి పొందవలయును.

(సం.) కె. రామకృష్ణారావు,
ప్లాంటు మేనేజరు.
పాలపొడి కర్మాగారము, విజయవాడ-1.

$5\frac{3}{4}$ శాతం ఆంధ్రప్రదేశ్
రాష్ట్ర అభివృద్ధి బుణం 1983
మంజూరు ధర రు. 100 శాతం
ప్రారంభం 19-8-1971

నేకరణ మొత్తం రు. 12.75 కోట్లు పూర్తిఅయినవెంటనే ఏ విధమైన వ్రకటన లేకుండానే యీ నేకరణ ఆపివేయబడును. ఎట్టిపరిస్థితులలోనూ ది 25-8-1971 తరువాత యీ నేకరణ జరుగదు.

దరఖాస్తులు ఈ క్రిందికార్యాలయాలలో స్వీకరించబడును.

(ఎ) రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా బెంగుళూరు, బొంబాయి, (పోర్టు, బైకుల్లా) కలకత్తా, హైదరాబాదు, కాన్పూరు, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, పట్నా కార్యాలయాలు.

(బి) బైపూర్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ బికానీర్ మరియు జైపూర్ బ్రాంచి.

(సి) స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి (ప్రాంతీయ ప్రధాన కార్యాలయము) అహ్మదాబాదు.

(డి) హైదరాబాదులోని గన్ ఫౌండ్రీ వద్దనున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచి మినహా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రధాన వ్యవహారాలను నిర్వర్తించుచున్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు బ్రాంచి, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ మైసూరు బ్రాంచి.

(ఇ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అయిదవ (తీ)లో కనబడుచేయని స్థలాలలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పైగ తెలియనవసరమే ఏ ఆఫీసులలోనైనా లేదా బ్రాంచీలలోనైనా తెలుసుకొనవచ్చును.

బంగ్లాదేశ్‌నుగుర్తించి నైతిక భౌతిక సాయం చెయ్యాలి

బొంబాయి సదస్సు డిమాండ్

బొంబాయి, ఆగస్టు 2

పశ్చిమ పాకిస్తాన్ దుర్మార్గపాలనాధార్లను ఎదిరించి బంగ్లాదేశ్ ప్రజలు తమ స్వాతంత్ర్య పోరాటాన్ని సమర్థవంతంగా కొనసాగించేందుకు వీలుగా, భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను గుర్తించి అవసరమైనన్ని తక్షణసాధ్యతకతిత సహాయాన్నివ్వాలని బొంబాయి ప్రజల డిమాండ్ చేశాయి.

నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒక బహిరంగ సభలో పై విధంగా డిమాండ్ చేస్తూ తీర్మానించారు. బంగ్లాదేశ్‌కు సంఘీభావం ప్రకటిస్తూ రెండురోజుల పాటు సదస్సు జరిగింది. సదస్సు కూడా పై విధంగా తీర్మానించింది. సదస్సు ముగింపు సందర్భంగానే పై బహిరంగసభ జరిగింది.

ప్రసంగంలోని ప్రధానాంశాలు: దేశాల ప్రజలు ముఖ్యంగా అరబ్, ఆఫ్రో-ఆసియా, సోషలిస్టు దేశాలు ముందుకొచ్చి బంగ్లాదేశ్ ప్రజల విముక్తి పోరాటానికి అన్ని విధాలా సహాయంచేసి, వశ్యమ పాక్ దేశ సరసగా పైన్యాన్ని ఉపసంహరించేటట్టు వత్తిడి చేయాల్సిందిగా సదస్సు, బహిరంగ సభ విజ్ఞప్తి చేశాయి.

పశ్చిమ పాకిస్తాను పాలిస్తున్న వర్గాలు బంగ్లాదేశ్‌లో జరుపుతున్న జనహత్యను తీవ్రమైనదని ఖండించింది. బంగ్లాదేశ్ ప్రజల స్వాతంత్ర్య పోరాటాన్ని కేవలం పోరుగుల క్రింద అణచివేసేందుకు వీలుగా పశ్చిమ పాకిస్తాన్‌కు సైనిక ఆర్థిక సహాయాన్నందిస్తున్న అమెరికా చర్యను తీవ్రంగా విరసించింది.

చైనా వంటి సోషలిస్టు దేశం తన సామ్రాజ్యవాద వ్యతిరేక సాంప్రదాయాన్ని నిలబెట్టుకోడానికి బదులుగా యాహ్యాఖాన్ నైతిక విరసంకత్వాన్ని నైతికంగానైనప్పుడు పట్ల సమావేశం తీవ్ర విచారాన్ని ప్రకటించింది.

స్వాతంత్ర్య పోరాటం జరుపుకున్న విముక్తిసేన ముక్తిఫౌజ్‌కు పూర్తి సంఘీభావాన్ని, వాగ్దానాలతి ప్రకటిస్తూ ముక్తి ఫౌజ్‌కు అన్నివిధాలా సహకరించాలని సదస్సు ప్రతిజ్ఞ బూనింది.

షేక్ ముజిబుర్ రహమాన్‌ను, ఇతర రాజకీయ నాయకులను విడుదల చేయాలని, పశ్చిమ పాక సేనల్ని పూర్తిగా ఉపసంహరించాలని తీర్మానం డిమాండ్ చేసింది.

సుల్తాను అహ్మద్ విజ్ఞప్తి

బంగ్లాదేశ్ ఆతీయ ఆపెంబ్లీ సభ్యులు సుల్తాన్ అహ్మద్ బహిరంగ సభలో ప్రసంగిస్తూ, తమ ప్రభుత్వాన్ని వెంటనే గుర్తించాలి అని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

"రాజకీయంగా మన చరిత్ర ఒకే విధంగా ఉన్నది భవిష్యత్తు కూడా ఒకే విధంగా ఉండాలి ఉంది. అందువల్ల భారత్‌కు ఈ విషయమై హెచ్చు బాధ్యత ఉన్నది అని ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో పాక్ సైన్యం జరుపుకున్న జనహత్యను చూస్తూ ఎంతకాలం ఇలా ఊరుకుంటారు? అని ఆయన ఆవేదనతో ప్రశ్నించారు.

మా కోసం బాధపడేందుకు మీకు హృదయాలుంటే, మా కోసం ఆలోచించాల్సిన అవసరం మీకుంటే ఆ విధంగా చేయండి.

అయితే దాని తర్వాత ఒక చర్యమాత్రం తప్పనిసరిగా చేపట్టాల్సి ఉంటుంది. అది మా ప్రభుత్వాన్ని మీరు గుర్తించడం. ప్రపంచంలో కొన్ని దేశాలు బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి సుముఖంగానే ఉన్నాయి

అయితేముందు భారత్ ఆ పనిచేస్తే తాను కూడా అనుసరిస్తామని చేసి ఉన్నాయి.

బంగ్లాదేశ్‌ను భారత్ గుర్తించి, గుర్తించక పోయినా బంగ్లాదేశ్ ప్రజలు ఒక జాతిగా జీవించాలని నిశ్చయించుకున్నారు. వారలా చేస్తారుకూడా. పోరాటం ఎంతకాలం జరిగినప్పటికీ విజయం తప్పదు. చరిత్ర చేస్తే రుజువుపర్చింది అని ఆయన ఉద్ఘాటించారు.

'మీరు గనుక ఇప్పుడే సాయంచేస్తే, మాకు బాధలు కొంతతగ్గుతాయి. నరకాలు కూడా తగ్గుతాయి. అప్పుడు బంగ్లాదేశ్ దుస్థితో భారత్‌కు ఒక గొరవస్థానం ఏర్పడుతుంది.

జరత్ దేశాలు. భారత్‌లోని ముస్లింలు కూడా బంగ్లాదేశ్‌ను బలపర్చగూడదని భావిస్తున్నాయి.

అలాచేస్తే ఇస్లాం రాజ్యాన్ని చీల్చడం అవుతుందని వారి భావన. కాని యాహ్యాఖాన్ చేసిన ఎనలు ఇస్లాంలో స్థానం లేదన్న సంగతి వారు మర్చిపోతున్నారు.

బంగ్లాదేశ్‌లో వారు యీ హీన హత్యాకాండను చేపట్టి, తన అమానుష తర్వాత ద్వారా పాకిస్తాన్ చీలిపోవడానికి యాహ్యాఖాన్ దారుడ్డన్న సంగతిమాత్ర వారు మర్చిపోతున్నారు.

భారత్ ముస్లింలకు పూటి ప్రశ్న

భారత్‌లోని ముస్లింలు అవసరమైతే పాకిస్తాన్‌లో తాము అలజడులో పడ్డవని నమ్ముతున్నారు. అయితే వారిని నేరుగా ప్రశ్నిస్తున్నాము. మేం తిండి దొరుకోనేందుకు మీ దేశానికి వారిపోయి వస్తుంటే యాహ్యాఖాన్ దేశంలో మీకు మంచి రక్షణ లభించడంలేదని మీ రెలా అనుకుంటున్నారు? అలా మీరు అనుకొనే మాటుంటే ఒక్కసారి పాకిస్తాన్ వెళ్ళిచూడండి. అక్కడ మీకు మాకు మధ్య తేడా లేదని తేల్చేస్తాడు.

ఈ ఉపన్యాసాన్ని అంగీకరించాలని ఎ. బి. టి. యు. పై ఒత్తిడి తెస్తేంచుకు, ప్రభుత్వం దేశ అంగీకరించక పోవడంతో సి. బి. టి. యు. ఉద్యమంలో విద్యార్థులు కలిసి తింటున్నారేమో చూడవచ్చు.

యువతరం

అసలు దేశాలలోని యువతరం బంగ్లాదేశ్‌ను బలపరుస్తూ బంగ్లాదేశ్‌ను గుర్తించాలని కోరుతున్నారు అని ఆయన చెప్పారు. గతిష్టంలో మొత్తం ప్రపంచం వలనుమూలల నుండి తమ దేశానికి గుర్తింపు లభిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కబీర్ ప్రసంగం

బంగ్లాదేశ్ ప్రాంతీయ అసెంబ్లీ సభ్యులు ఎం. యు. కబీర్ ప్రసంగిస్తూ భారతీయులు ముస్లిం సోదరులు తమను అర్థం చేసుకోలేపోవడం బహుశా ఆశ్చర్యం చేసుకునేవిధంగా పోరాడుతున్నారని చెప్పారు.

మేం ఇస్లాంను వ్యతిరేకంగా పోరాడటం లేదు మేం మౌలాయోవాదానికి, వలస వాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం.

మాకు ఇస్లాంకోగాని ఇస్లామిక్ సోదరులకోగాని ఎలాటి విభేదాలు లేవు మేం అత్మరక్షణకోసం యాహ్యాఖాన్‌తో పోరాడుతున్నాం అని ఆయన స్పష్టపరిచారు.

శ్రీ కరంజియా

చీఫ్ సంపాదకులు శ్రీ కరంజియా సభకు అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ బంగ్లాదేశ్ పాకిస్తాన్‌ల మధ్య సంబంధం, గోవాను విముక్తికంటే ముందు గోవాకు, నిరంకుశ పోర్చుగీసుకు గల సంబంధం వంటిదని చెప్పారు.

ఇవాళ ముక్తిపోరాటం లక్షమంది సైన్యం ఉంది. వారికి భారత్ సహకరించాలి అని ఆయన విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ చేస్తున్న డిమాండ్‌లను నాగాల డిమాండ్‌లను. కాశ్మీరులోని అతికొద్దిమంది చేస్తున్న జనవాక్య నేకరణ డిమాండ్‌తోనూ పోల్చరాదు చాలా తెలివితక్కువతనమే. అక్కడమైతే బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంకోసం పోరాడుతున్నదని శ్రీ వి. కె. కృష్ణమేనన్ చెప్పారు.

భారత్‌లో బి. రా. న. పైన్యాలు ప్రవేశించడానికి భారత్ అనుమతించడంపై ఆయన తెలిపారు. భారత్‌లోని శత్రుకలు బంగ్లాదేశ్ పోరాటానికి ఎక్కువ స్థానం కేటాయించడం లేదని విమర్శించారు.

అఖిల భారత జర్నలిస్టుల సమాఖ్య అధ్యక్షులు (శ్రీ) కొల్లే, మార్క్సిస్టు నాయకులు శ్రీ కొల్లాప్పుర్, కాంగ్రెస్ నాయకులు శ్రీ వ్యాస్ ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ కళిభూషణ్ ప్రసంగిస్తూ భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను ఇంకా గుర్తించక పోయినప్పటికీ భారత్‌లోని 55 కోట్లమంది ప్రజలు ఏనాడో బంగ్లాదేశ్‌ను గుర్తించారని ఉద్ఘాటించారు.

సదస్సులో జరిగిన కార్యక్రమాన్ని బహిరంగసభగా విస్తరించారు.

"భారత ముస్లింలు బంగ్లాదేశ్". "బంగ్లాదేశ్ పుట్టనలకు ఆర్థిక కారణాలు. "భారత్-బంగ్లాదేశ్". "బంగ్లాదేశ్ - ముస్లిం ప్రపంచం". "తూర్పు పాకిస్తాన్‌నుండి బంగ్లాదేశ్". "బంగ్లాదేశ్‌లో విముక్తి పోరాటం" తదితర అంశాలపై ప్రముఖ న్యాయవాదులు, అర్థికవేత్తలు, జర్నలిస్టులు ప్రసంగాలు చదివారు.

అవినీతి ఆరోపణలు రుజువయితే రాజకీయ సన్యాసం

దాదల్ బింకాలు

ఇండిపుర్, ఆగస్టు 1

గవర్నర్ శ్రీ పావటేకు సమర్పించబడిన మెమొరాండంలో తన పైకి ఆరోపణలు రుజువయితే రాజకీయ సన్యాసం తీసుకోగలనని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ దాదల్ వేడిక్కడ అన్నారు.

హోలీస్టర్ పరిక్షను వ్యవహారంలోనూ, స్విస్ బ్యాంకులో తన ఎక్కౌంట్ గురించీ ఉన్న ఆరోపణలను ఆయన ఒక పత్రికా గోష్ఠిలో తిరస్కరించారు.

అవినీతి ఆరోపణలు రుజువయితే మొత్తం అస్తిత్వం వదులుకోగలనన్నారు.

మంత్రులు తరతర అధికార్లపై ఆరోపణల వరిశీలనకు అధిక భారత ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చెయ్యాలన్నారు. అయితే దీనిని సుప్రీంకోర్టు రాష్ట్రాలలో కోర్టు న్యాయాధీశులు నిర్వహించాలని పేరు పెట్టారు.

ఇలా చేయకపోతే అధికారంలో గల పార్టీ ప్రతి ఎన్నికలపై తిరిగి ప్రజలవద్దకు తీర్పు అవకాశాన్ని వాడుకోగల దన్నారు. తన మంత్రివర్గ సభ్యులపై చేసిన అవినీతి ఆరోపణలు అస్పష్టంగా ఉన్నాయన్నారు.

తిలక్ 51 వ వర్ధంతి సందర్భంగా పలువురి జోహార్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 1

స్వాతంత్ర్య పోరాట యోధుడు లోకమాన్య బాలగంగాధర తిలక్ 51 వ వర్ధంతి సందర్భంగా వేడిక్కడ పలువురు జోహార్లు అర్పించారు.

సుప్రీంకోర్టువద్దనున్న తిలక్ కేలాగ్రహం మందు ఉపరాష్ట్రపతి శ్రీ వరాహగిరి, అర్థిక మంత్రి శ్రీ చావన్ పుష్పగుచ్ఛాలుంచారు.

మాతృగిడ్డను స్వాతంత్ర్యం కావాలనీ, "స్వాతంత్ర్యం నా జన్మ హక్కు" అని ప్రచారంగా ప్రకటించిన భారత దేశపితా బాలగంగాధర తిలక్ అని శ్రీ వరాహగిరి ఈ సందర్భంగా జరిగిన సభ నుద్దేశించి ప్రసంగిస్తూ అన్నారు. తన సాహసం, దేశభక్తితో భారత ప్రజానీకాన్ని జాగృతంచేసిన లోకమాన్యుడని పేరు పొందారాయన అన్నారు.

బొంబాయిలో

నేడు బొంబాయిలో తిలక్ వర్ధంతి సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్, సిండికేట్‌లు వేర్వేరుగా సభలు జరిపాయి.

శాంతారామ్‌కు మద్రాసులో సన్మానం

ఈ నెల 9 న

మద్రాసు, ఆగస్టు 2

తలమ చిత్ర పరిశ్రమకు 50 సంవత్సరాలుగా సేవచేసిన ప్రఖ్యాత దర్శక, నిర్మాత శ్రీ వి. శాంతారామ్ ఈ నెల 9 వ తేదీన దక్షిణభారత తలనచిత్ర వాణిజ్యమండలి ఆధ్వర్యాన సన్మానం జరుగుతుంది. ఆ సందర్భంగా అఖిలభారత తలనచిత్ర నిర్మాతల మహాసభ కూడా జరుగుతుంది. తలనచిత్ర నిర్మాణానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు భారత తలనచిత్ర నిర్మాతల కౌన్సిల్ అని సంస్థను ఏర్పాటు చేసే నిమయాన్ని గురించి మహాసభ చర్చిస్తుంది.

టోక్యో, ఆగస్టు 2

జపాన్‌లో నిన్న సముద్రస్నానాల సందర్భంగా 65 మంది మృతిచెందారు. 22 మంది అచూకీ తెలియలేదు.

లక్షలాది జపానీయులు నిన్న సముద్రంలో స్నానాలు చేశారు.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

అమ్మకపు ప్రకటన

గుంటూరు ఫారెస్టు డివిజను, రేపల్లె, బాపట్ల రేంజిలలోని సరిహద్దాంధ్రదేశపు జిల్లాలు తి. 20.8.71 వ తేదీ మధ్యాహ్నము 2.00 గంటలనుండి గుంటూరుజిల్లా అటవీశాఖాధికారి లేక వారి అనుమతి పొందిన మరొక అధ్యోగిచేగాని, గుంటూరు జిల్లా పారెస్టు ఆఫీసువద్ద వేలంలో విక్రయింపబడును. వేలంపూర్తి వివరములు గుంటూరు జిల్లా అటవీశాఖాధికారినుండి పొందవచ్చును.

(సం.) యస్. జయరాం,
జిల్లా అటవీశాఖాధికారి, గుంటూరు.

సర్వంపేట తాలూకా

చెన్నారావుపేటలో వేయిమందితో ప్రదర్శన

జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ఏర్పాటుకై డిమాండ్

నర్సంపేట, ఆగస్టు 2

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా చెన్నారావుపేట శివార్లలోగల 600 ఎకరాల భూమిని జాయింట్ ఫార్మింగ్ సొసైటీగా మార్చాలని అందులో చుట్టుప్రక్కల గ్రామాల పేదలకు చేర్చుకోవాలని డిమాండు చేస్తూ తాలూకా కమ్యూనిస్టుసమితి, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వాన వెయ్యి మందితో జిల్లా కలెక్టరు వద్దకు ప్రదర్శనగా వెళ్ళారు.

నర్సంపేట తాలూకాలోని దుర్లికలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ ప్రదేశాన్ని సందర్శించేందుకు జిల్లా కలెక్టరు, అధికారులు వచ్చిన సందర్భంగా ఈ ప్రదర్శన జరిగింది వెయ్యి మంది వ్యవసాయ కార్మికులు పేద రైతాంగం అనుభవంలోకాలు. స్థికార్డులు దరించి వినాదాలిస్తూ ప్రదర్శనగా వెళ్ళారు.

జూలై 27 వ తేదీన ప్రదర్శన జరిగింది.

తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కంది వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘంతరపున శ్రీ కాగితపు వీరయ్య, రైతు సంఘంతరపున శ్రీ సనుమాస మల్లయ్యలు ప్రదర్శనకు ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా కలెక్టరుకు మెమొరాండం సమర్పించారు

దుర్లికలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ పేరులో నున్న చెన్నారావుపేట శివారులోని 600 ఎకరాల భూమిని జాయింట్ ఫార్మింగ్ సొసైటీగా మార్చాలని, అందులో చుట్టు ప్రక్కలగల చెన్నారావుపేట, బాదరుపేట, అమ్మారాయనిపాడు గ్రామాలకు చెందిన భూమిలేని పేదలనే చేర్చుకోవాలని మెమొరాండంలో డిమాండ్ చేశారు. ఈ భూములను సంరక్షించే పేదలకు దూర ప్రాంతాలనుండి కిరాయి మనుష్యులను తీసుకురావడాన్ని, ఇంతకు పూర్వమే సాగుచేస్తున్న అనుభవంలోవున్న పేదలను ఎటువంటి పరిస్థితులలోను భూముల నుండి బేదఖల్ చేయరాదని మెమొరాండం డిమాండ్ చేసింది. ఆగస్టు 15 వ తేదీనాటికి ప్రభుత్వాదికారులు సైకోర్టుల్లోపై సమితి నిర్ణయం గైకొనక పోయినట్లయితే 16వ తేదీనుండి ఆభూమిని ఆక్రమించుకొనేందుకు పేద రైతులు శాంతియుత పోరాటం జరుపగలరని మెమొరాండంలో హెచ్చరించారు.

ఈ విషయమై చర్చించేందుకు జూలై 28న నర్సంపేటలో దళాలకు రావల్సిందిగా కలెక్టరు ప్రతినిధి వచ్చాడు. అధికారులు పై సర్వల విషయమై కప్పదాటు వైఖరిని అవలంబించారు అందువల్ల ఆగస్టు 16 వ తేదీనుండి శాంతియుత సత్యాగ్రహంకొనసాగించాలని తాలూకా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం నిర్ణయించాయి.

పోరాటాన్ని బలవత్తరంగా ప్రజలకు ప్రచారం చేశారు. చెన్నారావుపేట శివారులో సుమారు 600 ఎకరాల భూమి రిజర్వు ఫారెస్టు పేరుతో పడావుగా పడివుంది. ఆ భూమిని చుట్టు ప్రక్కలగల చెన్నారావుపేట, అమ్మారాయనిపాడు గ్రామాల పేద ప్రజలకు పంచడానికి వీలుగా ఆ భూములను పారెస్టునుండి ఎడగొట్టి పేదలకు పంచి జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ఏర్పాటుచేసి ఆర్థికసహాయం చేయాలని గత 10 సంవత్సరాలుగా కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని, కాని ప్రభుత్వాధికారులు మొండిగా తిరస్కరిస్తున్నారు.

1970 లో కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరిగిన భూ పోరాటంలో పై మూడు గ్రామాల పేద ప్రజలు వీరోచిత భూమిని ఆక్రమించుకున్నారు. చెట్లు పుట్టలు కొట్టి వేద్యయోగ్యం చేశారు. 400 ఎకరాలలో పైర్లు వేశారు, 56 దాపులు కూడా తవ్వారు.

కాని ప్రభుత్వ అధికారులు మాత్రం తమ పెత్తనాన్ని దిక్కరించి ప్రజలే పంచకాలు చేసుకున్నందుకు కక్షగట్టి ధారోరోగాలు పలిలాలు స్థానిక పేదలను దండించేందుకు చేసేందుకు గాను పథకం ప్రకారం అదే భూమిలో వారిలాగ సమిష్టి వ్యవసాయం స్థాపించడానికి నల్లగొండ ప్రజలకు చేశారు.

పేదల చుట్టూన చేరికలు కల్పించేందుకు స్థానిక ప్రజాసమితి నాయకులు నిజాం నవాబు వహాకాలాలలో అధికారులు చేసిన ఎస్తగత ఇది అని స్థానిక హరిజనులు గ్రహించారు.

అధికారులు ఎంత ప్రలోభపెడినా ప్రజా సమితి నాయకులు ఎంత జిటేల రాజేశ్వరి సమాలించినా ఆ గ్రామాల హరిజనులు అందులో చేరడానికి తిరస్కరించారు.

దానితో దూర ప్రాంతాలవారిని ధనికులను, మాలపేర్లలో తీసుకొనివచ్చి ఇందులో చేర్చడానికి అధికార్లు కుట్ర పన్నుతున్నారు.

బిర్లాలతో మార్క్సిస్టుపార్టీ రహస్య ఒప్పందం

కలకత్తా, ఆగస్టు 1

కేశవరామ్ రేయాన్ ఫ్యాక్టరీకి సంబంధించి సి. బి. టి. యు సదుద్దేశాన్ని ఒప్పందానికి సెంట్రల్ కార్మికులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కట్టుబడేలా చేయాలంటూ బిర్లాలు చేసిన అభ్యర్థనను కలకత్తా హైకోర్టు తిరస్కరించింది.

కేశవరామ్ రేయాన్ ఫ్యాక్టరీలోని కార్మికులు సి. బి. టి. యు కి చెందినవారు. 1970 లో ఫ్యాక్టరీ కార్మికుల అంతర్గత కారణంగా, బిర్లాలు ఆక్రమణలో లాకౌట్ ప్రకటించారు. 100 రోజుల ఆనంతరం బిర్లాలు సి. బి. టి. యుతో ఒక రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. కార్మిక ప్రయోజనాలకు కట్టుబడ్డమైన పెక్కు క్లాజులు యీ ఒప్పందంలో వున్నాయి. ఆక్రమణలో లాకౌట్ రోజులను కూడా వేతనాలు పొందే హక్కును కార్మికులు యీ ఒప్పందంవలన కోల్పోయారు.

ఎ. బి. టి. యు. నాయకత్వాన గలపెక్కు మంది హ్యాక్టరీ కార్మికులు యీ ఒప్పందాన్ని అంగీకరించలేదు. ఈ ఒప్పందానికి వ్యతిరేకంగా పోరాడేందుకు యితర యూనియన్లతో కలిసి ఒక సమన్వయ కమిటీని ఏ. బి. టి. యు సి. ఏర్పాటు చేసింది.

బిర్లాలు సి. బి. టి. యు లో జరుపుకున్న ఒప్పందంపై బంతకం చేసేందుకు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దూర తిరస్కరించింది.

పారిశ్రామిక సంబంధాల శాఖ క్రింద ట్రైబ్యూనల్ ఒప్పందం సదిదినట్లు చెప్పాలనికి వీలు లేదని తేల్చాస్తాని.

ఈ ఒప్పందాన్ని అంగీకరించాలని ఎ. బి. టి. యు సి పై ఒత్తిడి తెస్తేంచుకు, ప్రభుత్వం చేత అంగీకరింప జేసేందుకు సి. బి. టి. యు ఉద్యమంలో బిర్లాలు కలకత్తా హైకోర్టుకు వెళ్ళారు. అయితే కలకత్తా హైకోర్టు జూలై 16 న బిర్లాల అభ్యర్థనను తిరస్కరించింది.

సి. బి. టి. యు తో కుదుర్చుకున్న రహస్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, ఎ. బి. టి. యు సి. ఒక ప్రకటన చేసింది. ఏ డిమాండ్ల కొరకైతే కార్మికులు ఆందోళన జరుపుతున్నారో ఆ డిమాండ్లను అమోదించాలని, లేకపోతే ఆందోళన ఉధృతం కాలవని హెచ్చరించింది.

సమైక్యకార్యాచరణకు ట్రేడ్ యూనియన్ల అంగీకారం

కలకత్తా, ఆగస్టు 1

పశ్చిమ బెంగాల్ కార్మికవర్గ సమైక్య కార్యాచరణకై కేంద్ర ట్రేడ్ యూనియన్లు అంగీకరించాయి.

నేడిక్కడ జరిగిన సమావేశానికి శ్రీయుతులు టి. యస్. సిద్ధాంత (బెంగాల్ ఎ. బి. టి. యు. యు. సి) ఎస్. సి. ఇనోంజన్ (సి. బి. టి. యు) నజత్ హోజ్ (యు. టి. యు సి. లెనిన్ వారణి హాజరయ్యారు.

కొన్ని మౌలిక సమస్యలపై సమైక్య కార్యాచరణను ప్రాతిపదికగా 18 అంశాల పత్రాన్ని సమావేశం రూపొందించింది.

ఈ